https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / ఏప్రిల్15 / 2023
https://vijayamdaily.com





(కారేపల్లి/ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) : తండ్రిని కోల్పొయిన బాధలో పిల్లలు... కొడుకు దూరమైయ్యాడనే ఆవేదనలో తల్లి... భర్త కానరాని లోకాలకు వెల్లాడనే మనోవేదనలో భార్య ఇలా గత మూడు రోజులుగా చీమలపాడు ఘటనలో మృతుల కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతం. వీరు పడుతున్న బాధలు తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి బాధితుల ఇళ్లకు వెళ్లి వారిని అక్కున చేర్చుకుని ఓదార్చారు. తోబుట్టువుగా అండగా ఉంటాను... అధైర్యపడకండని భరోసా ఇచ్చారు. పిల్లల చదువులకు, పెళ్లిలకు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఏ కష్టమొచ్చినా పిలిస్తే పలుకుతానని నేరుగా తనకే ఫోన్ చేయమని బాధిత కుటుంబాలకు మాట ఇచ్చారు.

## తోబుట్టువుగా ఉంటా
# అధైర్యపడకండి..

- చీమలపాడు ఘటనలో మృతుల కుటుంబాలకు పొంగులేటి భరోసా
- ఒక్కో బాధిత కుటుంబానికి రూ.50వేల చొప్పున ఆర్థికసాయం
- తాతా మధు, నామ నాగేశ్వరరావు, రాములు నాయకులను ముద్దాయిలుగా చేర్చాలి
- చనిపోయిన కుటుంబాలకు రూ. 50లక్షలు, క్షతగాత్రులకు రూ.25లక్షల చొప్పున పరిహారమివ్వాలని డిమాండ్

2లో..





2లో..

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు
# ఘన నివాళులు
### - హాజరైనా కలెక్టర్, సీపీ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ సెంటర్ నందు డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్,ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,పోలీస్ కమిషనర్ సి.పి విష్ణు వారియర్,జాయింట్ కలెక్టర్ మధుసూదన్,ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అనంతరం చర్చి కాంపౌండ్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలు వేసి నివాళులర్పించారు.

## అంబేద్కర్‌నే విమర్శించిన గొప్ప ముఖ్యమంత్రి
# మన కేసీఆర్



- చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికే భారీ విగ్రహం ఏర్పాటు
- దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రులు ఎన్.టి.ఆర్, వైఎస్ఆర్‌లు మాత్రమే
- ఆ జాబితాలోకి రావాలని తపన పడుతున్న కేసీఆర్ కల నెరవేరదు
- జగన్నాథపురం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభలో మాజీ ఎంపీ పొంగులేటి

2లో..



# నిలువు దోపిడి

- సింగరేణిలో కాంట్రాక్టర్లు సిండికేట్
- టెండర్ వేస్తే రుసుము చెల్లించుకోవాల్సిందే
- ఎస్సీ ఎస్టీ బీసీ కాంటాక్టకు తీవ్ర అన్యాయం
- ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది

3లో..

(ఇల్లెందు -విజయం న్యూస్)

ఇల్లందు ఏరియాలో నిలిపి దోపిడీ జరుగుతుంది. ఏరియా కాంట్రాక్టర్లు అంత సిండికేట్ ఐ కొత్తగా వచ్చిన వారిని ఎస్సీ ఎస్టీ బీసీ చెందిన ఎదగనివ్వడం లేదు. తద్వారా ఎస్టి ఎస్సి బీసీ కాంట్రాక్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు.

## టిక్కెట్లు అమ్ముకున్న
# చరిత్ర నీది




- ఆత్మహత్యలను ప్రేరేపించడం మీ నైజం
- రేణుక చౌదరి మీద ధ్వజమెత్తిన మహిళా కార్పొరేటర్లు
- మీ రాజకీయం అంతా అసభ్య సంస్కృతి.. దౌర్జ్యానికి పరాకాష్ట
- పార్టీ టికెట్స్ అమ్ముకోవడం నీ చరిత్ర.. ఆత్మ హత్యలను ప్రేరేపించడం మీ నైజం
- రేణుకా వ్యాఖ్యలకు నిరసనగా మహిళా కార్పొరేటర్ల విలేకరుల సమావేశం

3లో..

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**మొదటి పేజీ తరువాయి..**

ఖమ్మం నగరంలోని 50 వ డివిజన్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా,రాజకీయ వేత్తగా రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అంటరానితనంపై అలుపెరుగని పోరు చేశారన్నారు. దళితులు,గిరిజనులు,మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషిచేసిన మహానీయుడని తెలియజేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తగా సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత బిఆర్ అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహానీయుడి జయంతి నేడు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ చేసిన సేవలను అందరూ స్మరించుకుంటున్నారన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కృషితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ చేయనున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల స్వలంబన కోసం వినూత్న విప్లవాత్మక పథకం దేశంలోనే కాదు ప్రపంచంలోనే మరెక్కడ లేని అతిపెద్ద నగదు బదిలీ పథకం లిదళిత బంధులి అని



అన్నారు.దళిత కుటుంబం తమకు వచ్చిన నచ్చిన ఉపాధి లేక వ్యాపారం ప్రారంభించడానికి 10 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని ఉచిత గ్రాంటు రూపంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల ప్రజల జనాభా దామాషాకు అనుగుణంగా నిధులు కేటాయింపు జరిగే విధంగా ఎస్సీ సబ్ ప్లాన్ ప్రత్యేక ప్రగతి నిధి చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా లాభాసాటి వ్యాపారులైన ఫెర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు,మద్యం షాపుల లైసెన్సుల కేటాయింపుల్లో షెడ్యూల్ కులాల వారికి 15 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థిని విద్యార్థులకు 20 లక్షల రూపాయల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్పు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. బలహీన వర్గాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించాలని ఉన్నత లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 1001 గురుకుల విద్యాలయాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు.మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషితో ఖమ్మం నగరంలో పలు సెంటర్లలో బాబా సాహెబ్ కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు.అలాగే తెలంగాణ దళిత బంధు పథకాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి దళితులకు దళిత బంధు చేరే విధంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి



సూచనల మేరకు మంత్రి పువ్వాడ కృషితో ఖమ్మంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కూరాకుల వల్లరాజు,దాదే అమృతమ్మ సతీష్,పల్లా రోజులైనా, రాపర్తి శరత్,మంత్రి పీ.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్,నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ,గౌతమ్ బాబా, లింగాల రవికుమార్, ఆర్ఎంపుల్ల వీరభద్రం, గంట భీమయ్య, మున్నా, గొల్ల వెంకట్, కనకం భద్రయ్య, బుర్రి వినయ్ కుమార్ బత్తుల తిరుమలరావు, మిట్టపల్లి శ్రీనివాస్, శంషుద్దీన్, సూత్రాల శ్రీనివాస్, మహిళ విభాగం తన్నీరు శోభారాణి, షకిన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ నాయకులు, వివిధ శాఖ అధికారులు తదితరుల పాల్గొన్నారు.

# తోబుట్టువుగా ఉంటా అధైర్యపడకండి...!



**మొదటి పేజీ తరువాయి..**

ఒక్కో బాధిత కుటుంబానికి రూ. **50**వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన కుటుంబానికి రూ.**10**వేలు ఆర్థిక సాయం అందజేశారు.

**- ఆ ముగ్గురిని ముద్దాయిలుగా చేర్చాలి**

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్ లే ఈ ప్రమాద ఘటనకు ప్రధాన బాధ్యులుగా పరిగణిస్తూ ఆ ముగ్గురిని ముద్దాయిలుగా చేర్చడంతో పాటు వెంటనే ఎఫ్ఎస్ఐఆర్ ని నమోదు చేయాలని పొంగులేటి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన కుటుంబాలకు ఒక్కోక్కరికి రూ. 50లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.25లక్షల చొప్పున పార్టీ నుంచి కానీ ముద్దాయిల నుంచి కానీ వసూలు చేసి ఇవ్వాలన్నారు. ప్రమాద ఘటనకు తమకు ఎటువంటి సంబంధం లేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే హాస్యస్పాదంగా ఉందన్నారు. చనిపోయిన కుటుంబాలతో పాటు, క్షతగాత్రులకు వారి కుటుంబ సభ్యునిగా, తోబుట్టువుగా అన్ని విధాలుగా అండగా ఉంటానని మరోమారు స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో పొంగులేటితో పాటు మద్దినేని భేటి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, విజయాబాయి తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్‌నే విమర్శించిన గొప్ప ముఖ్యమంత్రి మన కేసీఆర్

**(చింతకాని/ఖమ్మం-విజయం న్యూస్) :**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నే విమర్శించిన గొప్ప ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. చింతకాని మండలం జగన్నాథపురంలో శుక్రవారం జరిగిన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విగ్రహా ఆవిష్కరణ. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ రాజ్యాంగంలో లోసుగులు ఉన్నాయ్... దానిని సవరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పడంతో అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆ తప్పిదాన్ని కప్పించుకునేందుకు ఈ రోజు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దానిని ఆవిష్కరించారని తెలిపారు. చరిత్రలో నిలిచిపోవాలనే తపనతో కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరు ప్రతిఒక్కరూ గమనిస్తున్నారన్నారు. దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రులుగా ఎన్.టీ.ఆర్. వైఎస్ఆర్లు మాత్రమేనని చరిత్ర ఉన్నంత కాలం వారి పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. వారి జాబితాలోకి రావాలనుకునే కేసీఆర్ తపన ఎన్నటికీ నెరవేరదని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో కోట్లాది మంది గుండెల్లో అంబేద్కర్ ఉంటారని, ఆయన విగ్రహాలే ఎక్కువగా కనిపిస్తాయని అంతటి మహానీయుడు మన అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు కృషిచేసిన యూత్ బాధ్యులు కిరణ్ సహా పలువురిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, బొర్రా రాజశేఖర్, డాక్టర్ కోటా రాంబాబు, కన్నెబోయిన సీతారామయ్య, కిలారు మనోహార్, మందడపు శ్రీను, గుడిపాటి ఆనందరావు, బాబుల్ రెడ్డి, ఆలస్యం నాగయ్య, రాయబారపు వీరాంజనేయులు, గోగుల శ్రీను, దామకొండ వెంకన్న, మందడపు తిరుమలరావు, రైట్ ఛాయిస్ మెండెం కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ముస్తాఫానగర్, నెహ్రూనగర్, గణేష్ నగర్, స్వర్ణభారతి కల్యాణ మండపాల్లో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, బొర్రా రాజశేఖర్, డాక్టర్ కోటా రాంబాబు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, భీమనాథుల అశోక్ రెడ్డి, చల్లా రామకృష్ణరెడ్డి, కంభంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఎయిర్ టెల్ నరసింహారావు, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, సుదగాని ఉపేందర్, లక్కీ, గౌస్, కొడాలి గోవిందరావు తదితరులు ఉన్నారు.

# అంబేడ్కర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు



**అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాణకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఅర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. నేడు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుడికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో నూతనంగా నిర్మించిన సచివాలయంకు సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మించి నేడు కేసీఅర్ గారి చేతుల మీదగా లాంఛనంగా ప్రారంభించడం శుభపరిణామం అని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చరిత్రను అన్ని కులాలకు, మతాలకు అందించిన సేవలను మరోసారి ప్రజలు స్మరించుకునే విధంగా ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ - 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ద్వారానే ఉద్యమ నాయకుడు కేసీఆర్ పోరాటస్ఫూర్తికి తెలంగాణ రాష్ట్రం కల సహకారమైందన్నారు. దేశవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుని భారత పార్లమెంటుకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నా.. కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, సీఎం కేసీఆర్ గారు తెలంగాణ సచివాలయంకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించారన్నారు.



**(కూసుమంచి -విజయం న్యూస్)**

కూసుమంచి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ లోని మినీ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్, సోషల్ మీడియా స్టేట్ కో ఆర్డినేటర్ బెల్లంకొండ శరత్, కనకం మైసయ్య, అంతోటి వెంకన్న, బెల్లంకొండ కిరణ్, దామల్ల కోటి, కందులమల్లయ్య, సాలె వీరబాబు, లింగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి సూచన మేరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు



ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరిశ అశోక్, ప్రెస్ సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, నాయకులు రోసి రెడ్డి, అంతోటి శ్రీనివాస్ , పి. పానకాలరావు, పి సి డబ్ల్యూ నరేష్, మధు, ఇ సంపల్లి వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేశ్వర్లు, శివకృష్ణ, జి. కుమార్, విజయం శ్రీనివాసరావు, గిరి, రమేష్, వేల్పుల నాగేశ్వరరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## భారతరత్న అంబేడ్కర్‌కి నివాళు లర్పించిన ఎంపీలు రవిచంద్ర

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

సుప్రసిద్ధ విద్యావేత్త, ప్రఖ్యాత న్యాయకోవిదులు, ఆర్థికవేత్త, దేశ ప్రప్రథమ న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, దామోదర్ రావుల వెంట బీఆర్ఎస్ యువజన నాయకులు జెన్నాయికోడే జగన్మోహన్ ఉన్నారు.




## టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్,స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీనుల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పాత కలెక్టరేట్ భవన ప్రాంగణంలో ఉన్న టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యాలయంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలో భాగంగా శుక్రవారం సహచర ఉద్యోగులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ వీర నారాయణ,దాసరి రవి,సైదులు,నీరుకొండ చంద్రశేఖర్,శాబాసు జ్యోతి,ఎ. జ్యోతి, శిరణ్మయి, నాగుల్ మీరా, కత్తుల రవి, రుక్మారావు, వెంకట్ రెడ్డి,బాబా, నరేష్, టి.వెంకటేశ్వర్లు, ముత్తయ్య, ఉపేందర్, చంద్రశేఖర్, బంగారయ్య, వై.శ్రీనివాసరావు, దేవేందర్, పురుషోత్తమ రెడ్డి, విజయ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా నిర్వహించారు. పాత జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐలు చిట్టిబాబు ,శ్రీనివాస్, ఆర్ ఐలు రవి, శ్రీనివాస్, సాంబశివరావు ,శ్రీశైలం పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పుంచిన లిజిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ తదితర నాయకులు అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూ.....కొలంబియా విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ దగ్గర అంబెడ్కర్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న,కామా అశోక్, బానోత్ రాజు,నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ ,నగర యస్ టి సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్,నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, భూక్యా బాలాజీ నాయక్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి, కొట్టెముక్కల నాగేశ్వరావు,బండి నాగేశ్వరావు, నూకారపు వెంకటేశ్వర్లు, వెనిగండ్ల సత్యనారాయణ, ఇబ్రహీం, కాళింగ కనకరాజు, పూర్ణచంద్ర రావు, జహీర్, బీరెడ్డి రమేష్, గోపి నాయక్,షేక్ అఫ్సర్, హర్ష, భీముడు, ఐలయ్య, వినోద్, నర్సయ్య, హీరాలాల్, జానీ, వీరబద్రం, షబ్బీర్,ప్రసాద్, గణేష్, దేవా తదితర నాయకులు పాల్గొన్నారు.

# టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర నీది

**మొదటి పేజీ తరువాయి..**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర రేణుకాచౌదరిది కాదా..? టిక్కెట్ కోసం కోట్లు దండుకున్న చరిత్ర, ఆత్మహత్యలను ప్రేరేపించిన నైజం రేణుకాచౌదరిది అని ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పూనకొల్లు నీరజ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ పై, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై మాజి మంత్రి రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్లు ద్వజమెత్తారు. శుక్రవారం వీడీవోస్ కాలని లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఏఎంసీ చైర్మన్ శ్వేత, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, పల్లా రోజ్ లీనా, రుద్రాగాని శ్రీదేవి, తోట ఉమారాణి, ప్రశాంత లక్ష్మీ, చిరుమామిళ్ల లక్ష్మి, రమా దేవి, మందడపు లక్ష్మీ, పైడిపల్లి రోహిణి, దాదే అమృతమ్మా, గోళ్ళ చంద్రకళ, మోతారపు శ్రావణి, కమల, శిరీష, రాధ, నాయకురాలు శోభా రాణి, షకీన మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీరు రెండు సార్లు పార్లమెంటు సభ్యురాలుగా, పర్యాటక శాఖ మంత్రిగా ఉండి ఈ జిల్లాకు నువ్వా చేసింది ఏమీ లేదని, నిన్ను ఖమ్మం ప్రజలు ఛీ కొట్టారని అయినా సిగ్గులేకుండా ఖమ్మం ఆడబిడ్డను అని చెప్పుకుంటున్నావు అని విమర్శించారు. మీ రాజకీయం అంతా అసభ్య సంస్కృతి.. దౌర్జ్యానికి పరాకాష్ట.. మీ బతుకు కాంగ్రెస్ పార్టీలో టికెట్లు అమ్ముకోవడం, బేరానికి టికెట్లు అమ్ముకునే సంస్కృతి వల్లే కదా ఒక గిరిజన బిడ్డ నిండు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాన్ని రోడ్డున పడేసి ఇంకా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నావో అర్దం కాట్లేదు. నిన్న ఉహించని రీతిలో చీమలపాడులో ప్రమాదవశాత్తు జరిగిన ఘటన విచారకరం. అది ఎవరు ఊహించనిది. అలా జరగాలని ఎవరు అనుకోరు.. ఘటనపై తక్షణమే స్పందించి, క్షతగాత్రులకు తక్షణ వైద్య చికిత్సలు అందించి, అవసరం అయిన వారిని హైదరాబాద్ తరలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై విమర్శలు చేయడం బాధాకరమన్నరు.

# నిలువు దోపిడి

**మొదటి పేజీ తరువాయి..**

సింగరేణిలో పకడ్బందీగా ఉల్లంఘుల్లు నిర్వహిస్తుంటారు. ఇంత జరుగుతున్న పై అధికారులు గుర్తించలేదని సమాచారం .ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి, ఇటువంటి వాటిపై ఆరా తీయాల్సిన అవసరం ఉంది. మరో విషయం ఏంటంటే ఎస్ టిఎస్ సిబిసి కాంట్రాక్టర్లకు ఇఎండి రుసుం లేదు. అలాంటివారు ముందుకు వచ్చిన సీనియర్లు అడ్డుకుంటున్నట్లు తెలుస్తుంది.

### - వచ్చిన మొత్తం ఎటు పోతున్నాయి?

ఇల్లందు ఏరియాలో పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు ఉన్నారు ఇతర ఏరియాలకు ఇటువంటి అవకాశాలు ఇవ్వట్లేదు ఇక్కడ నిబంధన అనుకుందాం మరి వసూలు చేసిన సొమ్మంతా ఎటువైపు వెళుతున్నాయి అనే సందేహం కొందరిలో నెలకొంది ఈ విషయంపై అధికారులు పూర్తి దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి